# వైద్య నారాయణం

ఆరోగ్య సమాచార స్రవంతి | చీఫ్ పేట్రన్ డా॥ పి.నారాయణ | సంపుటి 1: సంచిక 7 | ఫిబ్రవరి 2014 | ఎడిటర్- ఫయాజ్ | వెల అమూల్యం





తల్లి పిల్లల ఆరోగ్యానికి రక్ష 'నారాయణ ఆరోగ్యమస్తు' -2వ

కాలేయ వ్యాధులతో జాగ్రత్త! -3వ

మోకాళ్ల నొప్పులకు కీలు మార్పిడి

చిన్నారిని ఆదుకున్న వైద్య 'నారాయణ'లు -4వ

డాక్టరు సలహా లేకుండా కంటిలో చుక్కల మందు వేస్తే..

పిల్లల్లో హై బి.పి వస్తుందా? -5వ

నారాయణ ఆసుపత్రి ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మాకినీడి వీరప్రసాద్

నారాయణ వైద్య కళాశాల న్యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. రాజగురు -6వ


# 'నారాయణ ఆరోగ్యమస్తు'కు అపూర్వ స్పందన



నారాయణ ఆరోగ్యమస్తు చికిత్స కోసం కిక్కిరిసిన ఓపీ కౌంటరు

'నారాయణ ఆరోగ్యమస్తు' కు అపూర్వ స్పందన లభిస్తోంది. ఖర్చులేని ఒక మంచి వైద్య పథకం ప్రారంభమైతే దానికి మంచి ఫలితం లభిస్తుందని రుజువుచేస్తోంది. పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఎంతో ఉదారతతో ఈ పథకం ప్రారంభమైంది. తమకోసం తమ ఆరోగ్యం కోసం ఎన్నో రాయితీలతో నారాయణ ఆస్పత్రి యాజమాన్యం సమర్పించిన ఈ పథకాన్ని అన్ని ప్రాంతాలవారు ఆదరించి వినియోగించుకుంటున్నారు. దీనికి ఊతంగా యాజమాన్యం 'నారాయణ ఆరోగ్యమస్తు' ప్రాచుర్యం కోసం. ప్రతిరోజు పలు ప్రాంతాల్లో 8 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది.అక్కడ వైద్య సేవలు అవసరమైనవారికి నారాయణ ఆస్పత్రిలో చికిత్సలందిస్తోంది. ఈ పథకం ప్రారంభించిన కొద్దిరోజుల్లోనే 30 వేల మంది ఔట్‌పేషంట్లు , 2800మంది ఇన్ పేషెంట్లు వైద్యసేవలు పొందారు. ఇది మరింత పెరుగుతూ వస్తోంది.

## నారాయణ ఆరోగ్యమస్తుకు అందరి దీవెనలు

కల్యాణమస్తు, శుభమస్తు, పుత్రప్రాప్తిరస్తు, ఇవి మన దీవెనలు. మన తెలుగు సంస్కృతి చిహ్నాలు. వీటివెనుక అవ్యాజ్యమైన ప్రేమ ఇమిడి ఉంది. అందరి మేలు దాగిఉంది. ఇలాంటిదే ఆరోగ్యమస్తు దీవెన. దీన్నే 'నారాయణ ఆరోగ్యమస్తు'గా మార్చింది నారాయణ ఆస్పత్రి యాజమాన్యం. ఆస్పత్రి [illegible] డాక్టర్ పి.నారాయణ [illegible] మధ్యతరగతి ప్రజానీకానికి ఇటీవల అందించిన ఉచిత వైద్య వరానికి ఈ విధమైన పేరును పెట్టింది. అందరి దీవెనలో [illegible] ఆశీస్సులే ఉంటాయి. [illegible] ఈ ఆశీస్సులు చేతలు [illegible] నలుగురికి మేలును [illegible] నిండు జీవితాలకు వచ్చే ఇబ్బందులను తొలగించి మరిన్ని సంతోషాలను చేకూర్చేవి. అందుకే నెల్లూరు చుట్టుపక్కల జిల్లాలవారికి ఇది బాగా అర్థమైంది. అందుకే తరలివస్తున్నారు. ఆస్పత్రిని కిటకిటలాడిస్తున్నారు. నారాయణ ఆస్పత్రి జనంతో నిండుతోంది. జైఆరోగ్యమస్తు అంటోంది. ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే నారాయణ ఆరోగ్యమస్తు పథకానికి అనూహ్య స్పందన లభించింది. 'నారాయణ ఆరోగ్యమస్తు' పథకానికి స్వచ్ఛంద సంస్థల నుంచి మద్దతు లభించింది. వారు తమ పరిధిలోని రోగులను నారాయణ ఆస్పత్రికి పంపుతున్నారు. అంతేకాదు యాజమాన్యం కూడా ఈ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు యత్నిస్తోంది.నెల్లూరు దాని పరిసర ప్రాంతాల్లో ప్రతినిత్యం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి తద్వారా ఎంపికైన వారిని నారాయణ ఆస్పత్రికి తరలించి ఉచిత వైద్య సేవలు అందిస్తోంది. ప్రతి నిత్యం నారాయణ ఆరోగ్యమస్తు పథకం కింద చికిత్స పొందిన రోగులు యాజమాన్యం చూపుతున్న శ్రద్ధాభిమానాలకు సంతోషపడుతున్నారు. నారాయణ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెంది ఎందరికో మరిన్ని సేవలు అందించాలని దీవించి వెళుతున్నారు.



క్యూలో సందడి

# నారాయణ ఆరోగ్యమస్తు వివరాలివి..

**ఇన్‌పేషెంట్స్ (బెడ్ మీద చేరిన వారు) జనరల్ వార్డులో లభించే ఉచిత సేవలు :**

అడ్మిషన్ చార్జీలు ఉచితం-ఆపరేషన్ చార్జీలు ఉచితం- నర్సింగ్ చార్జీలు ఉచితం
బెడ్ చార్జీలు ఉచితం - వైద్యపరీక్షలు (రక్తపరీక్షలు, ఎక్స్‌రేలు,
స్కానింగ్(అల్ట్రాసౌండ్, వగైరాలు ఉచితం)
మందులు ఉచితం - డాక్టర్ ఫీజు ఉచితం - భోజనం ఉచితం

**అవుట్ పేషెంట్స్‌గా హాస్పిటల్‌కి వచ్చి పోయే వారికి అందించే ఉచిత సేవలు**

డాక్టర్ కన్సల్టేషన్ - కొన్నిరకాల రక్త పరీక్షలు - ఇసీజీ, ఎక్స్‌రే
గమనిక : అవుట్ పేషెంట్స్‌గా వచ్చిన వారికి మందులు ఉచితంగా ఇవ్వరు

**ఉచిత వైద్యసేవలు అందిస్తున్న విభాగాలు :**

- జనరల్ మెడిసిన్ (సాధారణ వ్యాధుల విభాగం)-ఆఫ్తాల్మాలజి (కంటి వ్యాధుల విభాగము)
- జనరల్ సర్జరి (సాధారణ శస్త్రచికిత్సల విభాగం)-ఇ.యన్.టి. (చెవి, ముక్కు, గొంతు విభాగం)
- ఆర్థోపెడిక్స్ (కీళ్లు, ఎముకల విభాగం)-పల్మనాలజి (శ్వాసకోశ వ్యాధుల విభాగం)
- అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజి (కాన్పులు, గర్భకోశ వ్యాధులు)
- డెర్మటాలజి (చర్మవ్యాధుల విభాగము), ఫిజియోథెరపి

# జిల్లా నలుమూలల నుంచి ఉచిత ప్రయాణం




నారాయణ ఆస్పత్రి పేద మధ్యతరగతి రోగులకోసం ఎన్నో సౌకర్యాలను కలుగజేస్తోంది. జిల్లాలోని నలు మూలలనుంచి ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తోంది.గత కొన్నేళ్ల నుంచి జిల్లా ప్రజలకు ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు ప్రత్యేకమైన ఈ సౌకర్యాన్ని అన్ని మండలాలకు విస్తరించే పనిలో నిమగ్నమైంది యాజమాన్యం. ఈ దిశగా ఇప్పటికే 34 మండలాల ప్రజలకు ఉచిత ప్రయాణం లభిస్తోంది. త్వరలో మరో 12 మండలాలకు లభించనుంది. ప్రస్తుతం చాలా మంది ఛార్జీలు భగ్గుమంటున్నాయి. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి రావడానికి వెళ్లడానికి ఛార్జీలు విపరీతంగా పెరిగి పోయాయి. వీటిని పేద ప్రజలు భరించే పరిస్థితిలో లేరు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కొనసాగుతున్న ఈ ఏర్పాటు అన్ని వర్గాల్లో హర్షాన్ని నింపుతున్నాయి.

ఈ బస్సుల సమయ వేళలను తెలుసుకునేందుకు నారాయణ ఆసుపత్రి ఏజీఎం గారి ఆఫీసులో సంప్రదించగలరు. ఫోన్ నెంబరు: 0861 2324111.

బస్సులకు సంబంధించిన ఇతరత్రా అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు పై నెంబర్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.



## వ్యాధి నిరోధక శక్తిని నిర్ధారించే అధునాతన యంత్రం



డా॥ కె.రామలింగం
సెంట్రల్ ల్యాబ్

రక్త నమూనాల ద్వారా శరీర వ్యాధులను, వ్యాధి నిరోధక శక్తిని నిర్ధారించే అధునాతన పరికరం. ఈ యంత్రం ద్వారా హెచ్ఐవీ, ఎయిడ్స్, హెపటైటిస్-బి, డెంగ్యూ, టీబీ, మధుమేహం, ఆర్థరైటిస్, థైరాయిడ్, మొదలగు వ్యాధులను, వంశపారంపర్యంగా వచ్చే అనేక వ్యాధులను కొద్దిపాటి రక్తనమూనాలతోనే ఈ యంత్రం విశ్లేషిస్తుంది. గంటకు 400 పరీక్షలు చేయగలదు. ప్రముఖ నగరాలకే పరిమితమైన ఈ అధునాతన యంత్రం ఇప్పుడు నారాయణ ఆసుపత్రిలో అందుబాటులో ఉంది.



ఆటోమేటెడ్ ఎలిసా రీడర్ (బయోరాడ్-యూఎస్ఏ)

## తల్లి పిల్లల ఆరోగ్యానికి రక్ష

# 'నారాయణ ఆరోగ్యమస్తు'



నెల్లూరు జిల్లా ప్రజల సంజీవినిగా ఉచిత వైద్యసేవలు అందిస్తున్న 'నారాయణ ఆరోగ్యమస్తు' పథకం ద్వారా అపార అనుభవం కలిగిన స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం 24 గంటలు అందుబాటులో ఉంది. అన్నిరకాల కాన్పులు, సాధారణ కాన్పులు, సిజేరియన్ కాన్పులు, హైరిస్క్ కాన్పులు పూర్తిగా

## అన్నిరకాల కాన్పులు ఉచితం

ఉచితం, ఆపరేషన్ ఛార్జీలు, వైద్యపరీక్షలు, మందులు, ఆహారంతో సహా పూర్తిగా ఉచితం.మీ పాపాయిని ఆరోగ్యంగా ఆహ్వానిద్దాం కొత్త ప్రపంచంలోకి. ఉచిత కాన్పుల కొరకు మీ ప్రాంతంలో జరిగే నారాయణ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాలలో కాని, నేరుగా నారాయణ హాస్పిటల్‌లో కాని సంప్రదించండి లేదా 9490166129కి ఫోన్ చేయండి.

చిన్న పిల్లలలో వచ్చే అనేక వ్యాధులకు కూడా 'నారాయణ ఆరోగ్యమస్తు' పథకం ద్వారా ఉచిత వైద్యసేవలు, ఇన్‌పేషంట్లుగా బెడ్ మీద చేరిన వారికి మందులు, వైద్యపరీక్షలు, వైద్య చికిత్సలతో పాటు భోజనం కూడా ఉచితం. మీ పాపాయి బోసినవ్వులే - మీ కుటుంబానికి సిరిసంపదల మూట.




రోగులతో నిండిన వార్డు



రోగులు, బంధువుల రద్దీ

# కాలేయ వ్యాధులతో జాగ్రత్త !




**శరీరంలో అతి కీలకమైన అవయవం కాలేయం. ఆహారం అరగాలన్నా, తిన్నది ఒంటబట్టాలన్నా కాలేయం పనితీరు బాగుండాలి. అలాంటి కీలకావయవంలో కొవ్వు అధికంగా చేరిపోతే ఫ్యాటీలివర్ సమస్య మొదలవుతుంది. ఆ సమస్యను అలాగే నిర్లక్ష్యంగా వదిలేస్తే లివర్ సిర్రోసిస్‌గా మారి ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకే కాలేయ సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని అంటున్నారు వైద్యులు.**

పై పొట్టలో నొప్పి వస్తుంటే ఎసిడిటీ అనుకుని తెలిసిన మాత్రలేవో వేసుకుని ఉండిపోతారు. చివరకు నొప్పి ఎక్కువయ్యాక ఆసుపత్రికి వెళితే అల్ట్రాసౌండ్ పరీక్షల్లో ఫ్యాటీలివర్ అని తేలుతుంది. నిర్లక్ష్యం చేస్తే ఈ సమస్య లివర్ సిర్రోసిస్‌కు దారి తీసి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది.

### కారణాలు

ఫ్యాటీ లివర్ సమస్య వేజేతులా కొనితెచ్చుకుంటున్నదే. ఆల్కహాల్ ఎక్కువగా తీసుకునే వారిలో ఫ్యాటీలివర్ సమస్య కనిపిస్తోంది. నూనె పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, చిప్స్, బర్గర్స్ వంటి జంక్‌ఫుడ్స్ తినడం, ఉదయం అల్పాహారం తీసుకోకపోవడం, సమయపాలనలేని భోజనం, ఆహారపు అలవాట్లలో మార్పులు కాలేయవాపుకు కారణమవుతున్నాయి. డయాబెటిస్ మూలంగా కాలేయంలో కొవ్వు పేరుకుపోయే అవకాశం కూడా ఉంది.

### ఏం జరుగుతుంది ?

శరీరంలోని కొవ్వును వివిధ భాగాలకు అందజేసే ప్రక్రియను నిర్వర్తించడంలో లివర్ ప్రధానపాత్ర పోషిస్తుంది. శరీరంలోకి వచ్చిన ఫ్యాట్ అంతా కాలేయంలో నుంచి వచ్చిన ఎంజైమ్స్‌తోనే జీర్ణం అవుతుంది. శరీరానికి, గుండె వంటి కొన్ని అవయవాలకు కొంత ఫ్యాటీ యాసిడ్స్ అవసరమవుతాయి. కానీ అధిక మొత్తంలో కొవ్వు వచ్చి చేరినపుడు అది శరీరంలో పేరుకుపోతుంది. ఫలితంగా కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోతుంది. ఫలితంగా కణాలు ఉబ్బి ఫ్యాటీలివర్ సమస్య మొదలవుతుంది. ఇది మొదటి దశ. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఉబ్బిన కణాలు పగిలిపోతాయి. దీంతో ఆ ప్రదేశంలో వాపు వస్తుంది. ఇది రెండో దశ. ఆల్కహాల్ ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల ఈ సమస్య వచ్చినట్లయితే ఆల్కహాలిక్ హైపటైటిస్ అంటారు. ఆహారపు అలవాట్ల వల్ల వచ్చినట్లయితే నాన్‌ఆల్కహాలిక్ హైపటైటిస్ అంటారు. వైరస్‌ల వల్ల వచ్చినట్లయితే వైరల్ హైపటైటిస్ అని పిలుస్తారు. ఈ దశలో కూడా చికిత్స తీసుకోకపోతే లివర్ పూర్తిగా పాడవుతుంది. దీన్ని లివర్ సిర్రోసిస్ అంటారు.



డా॥ తంగప్పన్
మెడికల్ గ్యాస్ట్రో విభాగం

### లక్షణాలు

పొట్టలో బరువుగా ఉంటుంది. ఆకలి తగ్గిపోతుంది. పొట్ట పైభాగంలో నొప్పిగా ఉంటుంది. కొందరిలో అల్ట్రాసౌండ్ పరీక్షలో ఫ్యాటీలివర్ ఉన్నట్లుగా తెలుస్తుంది. లక్షణాలు మాత్రం కనిపించవు. రెండో దశలో కామెర్లు (జాండిస్) కనిపిస్తాయి. రక్తస్రావం మొదలవుతుంది. రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. ఇన్‌ఫెక్షన్స్ వస్తుంటాయి. లివర్ ఫంక్షన్ తగ్గిపోతుంది. పొట్టలో, కాళ్లలో నీరు పేరుకుపోతుంది. మూడో దశలో కూడా ఇవే లక్షణాలు కనిపించడంతో పాటు ఇతర అవయవాలు దెబ్బతినడం మొదలవుతుంది. కిడ్నీ, గుండెపై ప్రభావం పడుతుంది.

### చికిత్స ఉందా ?

లక్షణాలు కనిపించినపుడు వైద్యులను సంప్రదించాలి. ఫ్యాటీలివర్ సమస్య ఎందుకు వచ్చిందో తెలుసుకోవ దానికి అవసరమైన పరీక్షలు చేయించాలి. కారణాన్ని తెలుసుకుని అందుకు తగిన చికిత్స తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ముందుగా అల్ట్రాసౌండ్ అబ్డామిన్ స్కానింగ్‌ను ఫాస్టింగ్‌లో చేయించాలి. కాలేయ పనితీరు ను తెలుసుకోవడానికి లివర్ ఫంక్షన్ టెస్ట్ ఉపయోగపడు తుంది. ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం, బరువును తగ్గించుకోవడంతో పాటు మందులు వాడటం ద్వారా సమస్య నుంచి బయటపడవచ్చు.

# సొరియాసిస్‌ను గుర్తిద్దాం.. తెలుసుకుందాం..

సొరియాసిస్ అంటువ్యాధి అనే అపోహ చాలామందిలో ఉంది. నిజానికీ అది ఒక చర్మరుగ్మతే తప్ప, ఎంతమాత్రమూ అంటువ్యాధి కాదు. అయితే చర్మరుగ్మతే అని తేలిగ్గా తీసుకుంటే మాత్రం ప్రమాదం తప్పదు. సొరియాసిస్ చర్మ సమస్యలతోనే ఆగిపోదు. శరీరంపై సొరియాసిస్ ప్రభావం ఎంతవరకు ఉంటుందంటే, కీళ్ల నొప్పుల నుంచి గుండె సంబంధిత వ్యాధుల వరకు ఎన్నో రోగాలకు అది పరోక్షంగా కారణమయ్యే అవకాశం ఉంది. అందువల్ల సొరియాసిస్‌ను తేలిగ్గా తీసుకుంటే అనేక రోగాలను ఆహ్వానించినట్టే అవుతుంది.

'ఆటో ఇమ్యూన్ డిసార్డర్' తో సొరియాసిస్ వస్తుంది. అంటే మన శరీరంలోని 'రోగనిరోధక వ్యవస్థ' పొరపాటుగా తనను తానే నాశనం చేసుకోవడం వల్ల ఈ పరిస్థితి సంభవిస్తుంది. రక్షించాల్సిన కణాలే తమ మీద తాము దాడి చేసుకున్న సందర్భంలో సొరియాసిస్ మొదలవుతుంది. ఆ సమయంలో చర్మకణాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. అంతేకాదు చర్మంలో పొరలు ఏర్పడతాయి. ఫలితంగా చర్మంలో అనేక మార్పులు సంభవిస్తాయి. దాని పరిణామాలు ఎలా ఉంటాయంటే, చర్మంపై రక్తంతో కూడిన చిన్నచిన్న దద్దుర్లు ఏర్పడి దురదలు మొదలవుతాయి. సొరియాసిస్ మొదలైందని చెప్పడానికి ఈ లక్షణాలను ప్రాతిపదికగా తీసుకో వచ్చని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి.





డా॥ విజయ మోహన్‌రావు
డెర్మటాలజీ విభాగం

### సొరియాటిక్ ఆర్థరైటిస్

సొరియాసిస్‌లో సాధారణంగా ప్యాచెస్ ఏర్పడటం, ఎర్రబడటం, దురద, చికాకు వంటి లక్షణాలే ఎక్కువగా కనిపిస్తాయి. కానీ ఈ సొరియాటిక్ ఆర్థరైటిస్‌లో భిన్నమైన లక్షణాలు ఉంటాయి. కీళ్ల నొప్పులు, శారీరక బాధ ఈ వ్యాధి లక్షణాల్లో ప్రధానమైనవి. కండరాలు, జాయింట్లు, ఎముకల్లో నొప్పి, మడమ నుంచి పాదం చివరి వరకు నొప్పి ఉంటుంది. బ్యాక్‌పెయిన్, గోళ్లలో మార్పులు కనిపిస్తాయి. పదేళ్ల తరువాత గానీ ఈ వ్యాధి అసలు లక్షణాలు బయటపడవు. ఇది ఏ వయసులోనైనా రావచ్చు. అందుకే 15 నుంచి 35 ఏళ్లలోపు వారు తొందరగా వైద్య పరీక్షలు చేయించుకుంటే మంచిది.

**జాగ్రత్తలు :** సొరియాసిస్ అభివృద్ధి చెందడానికి దోహదం చేసే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. జంక్‌ఫుడ్, మాంసం, పాలపదార్థాలు, ఆల్కహాల్.

**నివారణ :** సొరియాసిస్‌ను అదుపులో పెట్టేందుకు ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. ఎప్పుడూ 'యాంటి ఇన్‌ఫ్లమేటరీ డైట్'ను కొనసాగించాలి. తాజా పండ్లు, కూరగాయలు, ముఖ్యంగా మామిడి, క్యారెట్స్, చిలగడ దుంప, క్యారెట్స్, టొమాటో, ఆకుకూరలు వంటివి అధికంగా తీసుకోవాలి. అంతేకాదు శారీరక వ్యాయామం తప్పకుండా చేయాలి. అప్పుడే మంచి ఫలితాలను పొందుతారు. సొరియాసిస్ నుంచి బయటపడటానికి శరీరంలోని 'రోగ నిరోధక శక్తి వ్యవస్థ'ను బలోపేతం చేయడమొక్కటే శాశ్వత పరిష్కార మార్గం.



చికిత్సకు ముందు





శస్త్ర చికిత్స అనంతరం



వెంకట సుబ్బమ్మ

# మోకాళ్ల నొప్పులకు కీలు మార్పిడి

నెల్లూరుజిల్లాలోని మర్రిపాడుకు వెంకటసుబ్బమ్మ (40 ) ఐదేళ్ల నుంచి తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో బాధపడుతోంది. చాలా ఆసుపత్రులకు తిరిగి ఎంతో డబ్బు ఖర్చు చేసింది. చివరకు నారాయణ ఆసుపత్రికి వచ్చింది. కీళ్లు, ఎముకల విభాగంలో డాక్టర్ బి.యల్.యస్.కుమార్‌బాబుని సంప్రదించింది. ఆయన పేషంట్‌కు ఎక్స్‌రేలు, రక్తపరీక్షలు నిర్వహించారు. ఆస్టియో ఆర్థరైటిస్ వ్యాధిగా నిర్ధారించారు. దీన్ని మందులతో నయం చేయడానికి వీలుపడదు. అందువలన పూర్తిగా మోకాలు కీలు మార్పిడి చేయాలని భావించారు. ఈ ఏడాది జనవరి 31న ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ జరిగిన మూడో రోజునే పేషంటు నొప్పిలేకుండా నడిచింది. చక్కగా నడవగలుగుతోంది. ఈ ఆపరేషన్ పూర్తిగా ఉచితంగా చేశారు. ఈ మహిళకు ఎంప్లాయి హెల్త్ స్కీమ్ కింద ఈ శస్త్ర చికిత్సను చేశారు. చికిత్స అనంతరం వెంకటసుబ్బమ్మ కోలుకోవడం పట్ల బంధువులు సంతృప్తి వ్యక్తం చేశారు. రోగి కూడా తనకిప్పుడు చాలా హాయిగా ఉందని తెలిపింది.



డా॥బి.ఎల్.ఎస్.కుమారబాబు
ఆర్థోపెడిక్ విభాగం

## శస్త్ర విజయాలు

# చిన్నారిని ఆదుకున్న వైద్య 'నారాయణు'లు



డిపాజిట్ బాండును చిన్నారి శ్రీనాథ్‌కు అందజేస్తున్న డా॥ అమర్ రఘునారాయణ్, పడిగల విజయకుమార్

అల్లూరు మండలం, చౌటపాలెంకు చెందిన గిరిజన దంపతులైన నాగరాజు, సుబ్బమ్మలకు శ్రీనాథ్ అనే ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. గత ఏడాది డిసెంబర్ 15వ తేదీన రోడ్డు దాటుతున్న శ్రీనాథ్‌ను ఆర్.టి.సి బస్సు ఢీకొంది. రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయిన శ్రీనాథ్‌ను తక్షణమే మూలాపేటకు చెందిన పడిగల విజయకుమార్ అనే వ్యక్తి నారాయణ వైద్యశాలకు తరలించారు. ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఆసుపత్రిలో వైద్యం చేయించారు. ఒక కాలు పూర్తిగా తొలగించాల్సి వచ్చింది. మరో కాలికి స్టీల్ రాడ్డు వేసి శస్త్రచికిత్స చేశారు. కానీ ఆ బాలుడికి ప్లాస్టిక్ సర్జరీ చేయవలసిన అవసరం కూడా ఏర్పడింది. ప్లాస్టిక్ సర్జరీ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాదు.అందువల్ల ఆ ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు భరించేందుకు ఆ బాలుని తల్లిదండ్రులకు ఆర్థికస్థోమత లేదు. పడిగల విజయకుమార్ పత్రికల ద్వారా దాతల సహాయం కోరడమే కాక స్వయంగా రూ.15 వేలు విరాళం ప్రకటించారు. దాతల నుంచి సుమారు రూ.45 వేలు విరాళంగా వచ్చింది. అంతేకాక పడిగల విజయకుమార్ నారాయణ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ పి.నారాయణని కలిశారు. ఆయన స్పందించి ఆ బాలుడికి ఎంత ఖర్చు అయినా ఉచితంగా వైద్యసేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. సుమారు రూ.1.50 లక్షల ఖర్చుతో ఆ బాలుడి కాలుకు రెండుసార్లు శస్త్రచికిత్సలు చేశారు. నారాయణ ఆసుపత్రి ఏ.జి.యం భాస్కర్‌రెడ్డి ,ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అమర్‌రఘునారాయణ్, డాక్టర్ శివప్రసాద్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ నిరుపేద బాలుడికి ప్రాణభిక్ష పెట్టారు.

హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం . మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యమ్.వీరప్రసాద్, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్లు డా॥ ఎస్.సతీష్, డా॥ దేసు రామ్మోహన్‌గార్లకు తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్న ఆ బాలుడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యాడు. అయితే దాతలు అందజేసిన సుమారు రూ.60 వేలలో రూ.10 వేలు ఖర్చులు పోను మిగతా మొత్తం రూ.50 వేలను అతని తల్లిదండ్రులకు ఆస్పత్రి యాజమాన్యం వెనక్కు ఇచ్చింది. అంతేకాక ఆ నగదును ఆ బాలుడి పేరుతో డిపాజిట్ చేసి బాండును వారి తల్లిదండ్రులకు అప్పగించింది. నారాయణ వైద్యశాలలో ఎంతోమంది నిరుపేదలను ఆదుకుంటున్నారు. నారాయణ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెంది పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలవాలని కోరుకుందాం.

## స్పందన

### నారాయణ వైద్య కళాశాల న్యూరాలజి

# ప్రొఫెసర్ డాక్టర్ ఎం రాజగురు



నారాయణ వైద్య కళాశాల న్యూరాలజి విభాగానికి కొత్త కళాకాంతులు వచ్చాయి. న్యూరాలజి విభాగంలో ప్రఖ్యాతులైన ప్రొఫెసర్ డాక్టర్ ఎం రాజగురు చేరడమే అందుకు కారణం.ఈ విభాగంలో దాదాపు పాతికేళ్ల అనుభవం కలిగి ప్రఖ్యాతి పొందిన రాజగురు రాకతో ఆ విభాగం మరింత బలాన్ని పుంజుకుని పరిపుష్టమైంది. తమిళనాడులో ఎంబీబీఎస్, ఎండీ, డీఎం (న్యూరాలజీ) పూర్తిచేసిన డాక్టరు రాజగురు తమిళనాడులోని వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేశారు. తంజావూరు, మదురైవైద్య కళాశాలలు, స్విమ్స్ తిరుపతిలోనూ పనిచేశారు.2010లో చెన్నైలో ఐఎంఏచే ఉత్తమ వైద్యుడి అవార్డును పొందారు. తిరుచిరాపల్లిలో 2013 డిసెంబరులో డాక్టరు రామమూర్తి అవార్డును సాధించారు. అదే ఏడాది తిరుపతిలోని స్విమ్స్‌లో బెస్ట్ టీచరు పురస్కారాన్ని పొందారు. అంతకుముందు మూడేళ్లపాటు సౌదీ అరేబియాలో పనిచేసి గొప్ప ప్రశంసలు పొందారు. ఎక్కడ పనిచేసినా తనదైన శైలిని, ప్రత్యేకతను చాటిన ప్రొఫెసర్ రాజగురు సేవలు ఇప్పుడు నారాయణ వైద్య కళాశాలకు అందనున్నాయి.

### నారాయణ ఆసుపత్రి ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్

# డాక్టర్ మాకినీడి వీరప్రసాద్



డా॥ మాకినీడి వీరప్రసాద్, స్వస్థలం కాకినాడ.భార్య- లయన్ మాకినీడి శేషుకుమారి (ఫ్యాషన్ డిజైనర్), కుమారుడు - మాకినీడి మనీష్ (వైద్య విద్యార్థి, నారాయణ మెడికల్ కాలేజి), వీరప్రసాద్ ఎంబీబీఎస్‌ను కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజిలో (1989). ఎండీని నిమ్స్ హైదరాబాద్ (1995)లో చదివారు. ప్రస్తుతం నారాయణ వైద్యకళాశాల ఆసుపత్రి ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీవోవో), అసోసియేట్ ప్రొఫెసర్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్)గా నియమితులయ్యారు. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో ప్రాతినిధ్యం వహించారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్‌లో ప్రావీణ్యం, ప్లానింగ్, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, హాస్పిటల్ నిర్వహణ, రోగుల భద్రత, నాణ్యతా ప్రమాణాలు, హాస్పిటల్ అక్రిడేషన్స్‌లో ఈయన నిపుణులు. తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్‌గా, తణుకులోని ముళ్లపూడి హాస్పిటల్స్‌లో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేశారు. వైద్య విధాన పరిషత్ వారి రూ.600కోట్ల ప్రపంచ బ్యాంకుప్రాజెక్టులో (సెకండరీ లెవల్ హాస్పిటల్స్) అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేశారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా ఎన్‌పీఎస్పీ ప్రాజెక్టులో సర్వీయలెన్స్ మెడికల్ ఆఫీసర్‌గా నిర్విరామంగా కృషిచేశారు. పోలియో నిర్మూలనకు కోసం ఐదేళ్లు 13 జిల్లాల్లో 1997 - 99 మధ్య నెల్లూరు ప్రాంతీయ కేంద్రంగా పనిచేశారు. 2002-03 మధ్య రాజమండ్రిలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ (సీఈవో)గా, హైదరాబాద్‌లోని గ్లోబల్ హాస్పిటల్స్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా, ఆంధ్రప్రదేశ్ సీవోవోగా పనిచేసి వాటి విస్తరణలో భాగమయ్యారు. 2007-08 మధ్య కేర్ హాస్పిటల్ గ్రూప్‌లో సీవోవోగా (కంట్రీ హెడ్)గా పనిచేసి వాటి విస్తరణలో ముఖ్యభూమిక వహించారు. 2009-13 మే వరకు నారాయణ మెడికల్ కాలేజి ఆసుపత్రికి ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్‌గా, సీవోవోగా మన్ననలు పొందారు. 2014 ఫిబ్రవరి నుంచి మళ్లీ నారాయణ ఆసుపత్రికి ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్‌గా, సీవోవోగా బాధ్యతలు చేపట్టారు.

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు.
ఆయా విభాగాల వివరాలివి.

పడకలు : 1,280 ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సంప్రదించవలసిన అధికారులు

| | |
|---|---|
| డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్), | 9491042922 |
| డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్), | 9848549324 |
| డాక్టర్ ఎం. వీర ప్రసాద్, (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్), | 9494303535 |
| డాక్టర్ ఎం. విజయమోహన్‌రెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) | 9490166644 |
| డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్), | 9491793547 |
| డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490795836 |
| డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490166094 |
| సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం), | 9490166200 |

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి